మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

ఫ్రస్టేసన్‌లో ఉన్న పవన్

పార్టీ పెట్టి పదేళ్లయినా

ముష్టి సీట్లకోసం పోరాటం: రోజా

గుంటూరు,ఫిబ్రవరి29(మరో ఉదయం):

పార్టీ పెట్టి పదేళ్ళైనా.. 24 సీట్లకే పోటీ చేసే దుస్థితిలో ఉన్నారంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మంత్రి ఆర్కే రోజా సెటైర్లు వేశారు. తాడేపల్లిగూడెం టీడీపీ-జనసేన ఉమ్మడి సభలో పవన్ చేసిన వ్యాఖ్యలకు గురువారం ఆమె కౌంటర్ ఇచ్చారు. పవన్ కల్యాణ్ ఫ్రస్టేష్రన్ పీక్స్‌కు చేరింది. పార్టీ పెట్టి పదేళ్లయినా 24 సీట్లకే పోటీ చేస్తున్నారు. ముష్టి 30 సీట్లు కూడా తెచ్చుకోలని స్టేజ్‌లో ఉన్నాడు. ఆ ఫ్రస్టేషన్‌లోనే ఇష్టమున్నట్లు మాట్లాడుతున్నారు. సీఎం జగన్‌ను విమర్శించే అర్హత పవన్ కల్యాణ్‌కు లేదు.

ప్రచురణ: అనంతపురం సంపుటి:13 సంచిక : 243 శుక్రవారం 01.03.2024 పేజీలు 4 వేల 2.00 సర్క్యులేటెడ్ బై . విజయవాడ. అనంతపురం. కర్నూలు. కడప. సత్యసాయి. అన్నమయ్య రాయచోటి. చిత్తూరు. తిరుపతి. నంద్యాల.

# పవన్ వామనుడు కాదు...

# శల్యుడు



### జగన్‌ను తిట్టడానికే సభ పెట్టినట్లుంది

### సినిమా డైలాగులు బట్టీకొట్టిన పవన్

### మాజీమంత్రి పేర్నినాని ఫైర్

### విమర్శలు

**అమరావతి,ఫిబ్రవరి29(మరో ఉదయం):**


పురాణాల్లో పవన్‌ను పోల్చాలంటే శల్యుడి పాత్ర ఒక్కటే ఉందని మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. పవన్ తనకు తాను వామనుడినని చెప్పుకుంటున్నారని, కానీ ఆయన శల్యుడికన్నా తక్కువేనని అన్నారు. టీడీపీ, జనసేన సభలో కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నామస్మరణెళి చేశారు. వారికి ఎందుకు ఓటు వేయాలో చెప్పలేకపోయారని వ్యాఖ్యలు చేశారు. గురువారం మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల క్షేమం, రాష్ట్ర క్షేమం చంద్రబాబు, పవన్‌కు పట్టదు. కాపుల ఆత్మగౌరవాన్ని పెంచే ఒక్క మాట కూడా చెప్పలేరు. పవన్ సినిమా డైలాగ్‌లు బట్టీ కొట్టారు. సినిమా వాళ్లు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను పవన్ చదివారు. నాడు అమరావతి.. ఒక కులానికే రాజధాని అని పవన్ అన్నారు. అమరావతి అందరికీ రాజధాని కాదు.. అది కొందరి రాజధానే అని పవన్ గతంలో ఎందుకన్నారు. ఆరోజుకు.. ఈరోజుకు.. అమరావతి విషయంలో ఏం మార్పు జరిగిందో పవన్ చెప్పాలి. ముఖ్యమంత్రి జగన్ దగ్గర బేరాలు ఉండవమ్మా.. పవన్‌కు చేతనైంది చేసుకోవచ్చు. నువ్వు 24 కాకపోతే.. నాలుగో, రెండో.. ఎన్ని సీట్లు తీసుకుంటే మాకెందుకు బాధ. వైఎస్సార్‌సీపీకి ఎలాంటి ఇబ్బంది లేదు. 2014, 2019 ఎన్నికల్లో కూడా పవన్.. జగన్‌కు వ్యతిరేకంగా పనిచేశారు. ఇప్పుడు మూడో జెండా కోసం ఎదురుచూస్తున్నారు. నీ చేష్టల వల్ల పవన్‌కు ఓటేద్దామనుకున్న కాపులు బాధపడతారు. పవన్‌కు చేతనైతే సీఎం జగన్‌పై చేసిన ఆరోపణలు నిరూపించుకోవాలి. సీఎం జగన్ గురించి టన్నుల టన్నుల సమాచారం ఉందంటున్న పవన్ ఎందుకు బయటపెట్టలేకపోతున్నారు. పవన్ ఆయన గురించి ఆయనే చెప్పుకునే దౌర్భాగ్య పరిస్థితి. పురాణాల్లో పవన్‌ను పోల్చాలంటే శల్యుడి పాత్ర ఒక్కటే ఉంది. పవన్ వామనుడు కాదు శల్యుడు, శిఖండిలాంటివాడు. పార్టీని, పార్టీ నేతల్ని అందరినీ శల్యుడిలా పవన్ మొత్తం నిర్వీర్యం చేస్తున్నారు. చంద్రబాబు.. పవన్‌ను ఒక్కమాట కూడా అనలేదు. నన్ను జైలులో పెడితే.. పవన్ వచ్చి మా పార్టీని బతికించారని చంద్రబాబు అన్నారా?. పవన్ సభలో అన్నీ సొల్లు కబుర్లే. పవన్ తనను నమ్ముకున్న వాళ్లను నట్టేట ముంచుతున్నారు. ప్రజా జీవితంలో ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ప్రశ్నిస్తారు. 2024లో చంద్రబాబు, పవన్ జెండాలను ప్రజలు మడతేస్తారు. చంద్రబాబు కోసం నాలుక మడతేసిన వ్యక్తి పవన్ కల్యాణ్. వివేకాను హత్య చేసిన ముద్దాయి టీడీపీ జెండా మోస్తున్నాడు. హు కిల్డ్ ఎన్టీఆర్.. దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. చంద్రబాబు పల్లకీ మోయడమే పవన్ పని. కుక్క తోక పట్టుకుని గోదావరి ఈదడం ఎంత కష్టమో.. పవన్‌ను నమ్ముకుని రాజకీయం చేయడం కూడా అంతే. ప్రశ్నిస్తానన్న పవన్.. చంద్రబాబును ఎప్పుడు ప్రశ్నించారు. నువ్వు ఎన్ని సీట్లు అయినా తీసుకో.. కానీ, దానిపై సమాధానం చెప్పుకోవాల్సింది నీ అభిమానులకు, కార్యకర్తలకు మాకు, వైఎస్సార్‌సీపీకి కాదు' అని కామెంట్స్ చేశారు.

# ఫ్రస్టేసన్‌లో ఉన్న పవన్

### పార్టీ పెట్టి పదేళ్లయినా

### ముష్టి సీట్లకోసం పోరాటం: రోజా

**గుంటూరు,ఫిబ్రవరి29(మరో ఉదయం):**



పార్టీ పెట్టి పదేళ్ళైనా.. 24 సీట్లకే పోటీ చేసే దుస్థితిలో ఉన్నారంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మంత్రి ఆర్కే రోజా సెటైర్లు వేశారు. తాడేపల్లిగూడెం టీడీపీ-జనసేన ఉమ్మడి సభలో పవన్ చేసిన వ్యాఖ్యలకు గురువారం ఆమె కౌంటర్ ఇచ్చారు. పవన్ కల్యాణ్ ఫ్రస్టేష్రన్ పీక్స్‌కు చేరింది. పార్టీ పెట్టి పదేళ్లయినా 24 సీట్లకే పోటీ చేస్తున్నారు. ముష్టి 30 సీట్లు కూడా తెచ్చుకోలని స్టేజ్‌లో ఉన్నాడు. ఆ ఫ్రస్టేషన్‌లోనే ఇష్టమున్నట్లు మాట్లాడుతున్నారు. సీఎం జగన్‌ను విమర్శించే అర్హత పవన్ కల్యాణ్‌కు లేదు. చంద్రబాబు మాయలో పవన్ పూర్తిగా పడిపోయారు. పార్టీ అధ్యక్షుడైనా పవన్ ఇంతదాకా మండల, బూత్ కమిటీలు వేయలేదు. 24 సీట్లు తీసుకొని... జనసేన నేతలకు పవన్ అన్యాయం చేశారు. తన తప్పును కార్యకర్తలపై రుద్దాలని పవన్ ప్రయత్నిస్తున్నారు. గట్టిగా అరిచినంత మాత్రాన ఓట్లు పడవని పవన్ గుర్తించాలి. రిషికొండలో అద్భుతమైన భవనం నిర్మిస్తున్నాం. ముఖ్యమంత్రి రిషికొండలో ఉండాలని కమిటీ నిర్ణయించింది. క్యాంప్ ఆఫీసు కాకపోతే.. టూరిస్టు ప్లేస్ గా ఉంటుంది అని మంత్రి రోజా అన్నారు.

# ప్రత్యేక దేశం అంటూ

# విభజన చేస్తారా



### నిధుల సమస్యలపై ఫైనాన్స్ కమిషన్‌కు వెళ్లాలి

### ఎంపి సురేశ్ తీరుపై మండిపడ్డ నిర్మలాసీతారామన్

**బెంగళూరు,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

దేశ విభజన వ్యాఖ్యలు చేసిన కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ ఎంపీ డీకే సురేశ్‌పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మండిపడ్డారు. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీతారామన్ నిధుల కేటాయింపుపై వివరణ ఇచ్చారు. బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే.. దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతుందని ఇటీవల సురేశ్ వ్యాఖ్యానించడం దుమారానికి దారి తీసింది. దీనిపై నిర్మలమ్మ స్పందిస్తూ.. నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్‌కు కట్టుబడి ఉంది. దాని పాత్ర అంతవరకే ఉంటుంది. ఒక వేళ నిధులు పొందాలనుకుంటే కమిషన్‌కు రాష్ట్రాలు తమ సమస్యలు చెప్పుకోవాల్సి ఉంటుంది. అప్పుడు నిధులు మంజూరు అవుతాయి. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో బలం ఉంటుంది. కాబట్టి దక్షిణాది రాష్ట్రాలను వేరుగా పరిగణించలేము. వాటన్నింటిని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడమన్న డిమాండ్ ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఇండెక్స్‌లో మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. రాష్ట్రానికి ఎక్కువగా నిధులు కావాలంటే కమిషన్‌ను సంప్రదించాల్సిందే. మీరు ఒక బాధ్యతాయుతమైన పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ దేశ విభజన డిమాండ్ చేస్తున్నారు. మీ వ్యాఖ్యలు తప్పు' అని నిర్మలమ్మ పేర్కొన్నారు. ఈ అంశంపై ఇటీవల పార్లమెంట్ దద్దరిల్లింది. సురేశ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. అనంతరం హస్తం పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున స్పందిస్తూ.. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని స్పష్టం చేశారు.

# నేటినుంచి ఏపిలో ఇంటర్ పరీక్షలు

### అమల్లో నిముషం నిబంధన

### సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

**అమరావతి,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

ఏపీలో మార్చి 1న శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. నిముషం నిబంధనతో పాటు, సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కాపీచేస్తూ దొరికితే పూర్తిగా డిబార్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. మార్చి 1 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుండగా.. మార్చి 2న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభంకానున్నాయి. మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు, మార్చి 2 నుంచి 20 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,559 కేంద్రాలను (ఎనిబిస ఇలీజీప అానిబిసబ) ఏర్పాటుచేశారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు 10 లక్షలకుపైగా అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరం 4.73 లక్షల మంది, ఇంటర్ రెండో సంవత్సరం 5.29 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇప్పటికే ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను బోర్డు విడుదల చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులు సంబంధిత కాలేజీ యాజమాన్యాల ద్వారా పొందవచ్చు. వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఇంటర్ బోర్డు పలు సూచనలు చేసింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వీటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని గదుల్లో అధికారులు సీసీ కెమెరాలు అమర్చారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల హాజరును ఆన్‌లైన్ ద్వారా తీసుకో నున్నారు. అలాగే పరీక్ష పేపర్లకు క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. పేపర్‌ను ఎక్కడ ఫొటో తీసినా, స్కాన్ చేసినా వెంటనే వివరాలు తెలిసిపోయేలా చర్యలు తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష హాల్‌టికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌తో పాటు తమ కాలేజీ ఐడీ కార్డును కూడా పరీక్షలకు తీసుకుని వెళ్లాలి. పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. కాబట్టి విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. అలాగే విద్యార్థులు పరీక్షల్లో సమాధానాలు రాసేందుకు బ్లూ లేదా బ్లాక్ ఇంక్ పెన్నులు మాత్రమే వాడాలి. విద్యార్థులు క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకుని వెళ్లకూడదు. పరీక్షా కేంద్రాల్లో నిర్దేశిరచిన సీట్లలో మాత్రమే విద్యార్థులు కూర్చుని పరీక్షలు రాయాలి. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ -25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది.

# తాడేపల్లిగూడెం సభ

# అట్టర్ ఫ్లాప్

### పవన్ రాజకీయాలకు పనికొచ్చే వ్యక్తి కాదు

### మంత్రి అంబటి రాంబాబు కౌంటర్

**అమరావతి,ఫిబ్రవరి29(మరో ఉదయం):**



ఏపీ రాజకీయాలు రోజురోజుకీ వేడెక్కుతున్నాయి. తాడేపల్లి గూడెంలో టీడీపీ జనసేన సభలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాటల తూటాలు పేలుతున్నాయి. పవన్ వ్యాఖ్యలకు వైసీపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. పెళ్లి విషయంలో తనపై చేస్తున్న విమర్శలకు పవన్ కౌంటర్ ఇస్తే.. అదే రేంజ్‌లో మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. కాగా తాడేపల్లిగూడెంలో టీడీపీ, జనసేన జెండా సభపై మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు చేశారు. తాడేపల్లిగూడెం సభ అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. పవర్ స్టార్ అని చంద్రబాబు పొగిడారు కానీ.. పవర్ షేరింగ్ గురించి మాట్లాడలేదన్నారు. తనకు బలం లేదు, 24 సీట్లే ఎక్కువ అని చెప్పే రాజకీయ నాయకుడు ఎవరైనా ఉన్నారా? అంటూ ఎద్దేవా చేశారు. పవన్ రాజకీయాలకు పనికొచ్చే వ్యక్తి కాదన్న అంబటి.. టీడీపీ, జనసేన పొత్తు జీరోనే అవుతుందన్నారు.

మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం


# కుడితిలో పడ ఎలుకలా బిఆర్‌ఎస్ !

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాలలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతు న్నాయి. పొత్తులు పొడుస్తున్నాయి. పొత్తులు లేనిదే ముందుకు కదలలేని పరిస్థితి ఉందన్నది స్పష్టం. అయితే ఇరు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కేవలం లెఫ్ట్ పార్టీలతోనే వెళుతోంది. ఎపిలో కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే ఖరారు అయ్యాయి. బిజెపి పొత్తుల కోసం ఈ రెండు పార్టీలు ఎదురు చూస్తున్నాయి. అయితే బిజెపి చేరితే లెఫ్ట్ పార్టీలు దూరంగా ఉండనున్నాయి. దీంతో అవి అనివార్యంగా కాంగ్రెస్‌తో కలసి వెళతాయి. అలాగే కాంగ్రెస్ కూడా ఎవరో ఒకరు తోడుగా ఉండాలనే కోరుకుంటోంది. మొత్తంగా ఎపిలో వైసిపి ఒంటరి పోరుకు సిద్ధం అయ్యింది. మొత్తంగా సమయం దగ్గర పడడంతో పరిణామాలు ఎలా ఉండ బోతున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా భిన్నమైన పరిస్థితి ఏర్పడింది. ఇకపోతే తెలంగాణలో కాలంమారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఆర్‌ఎస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులలో లోక్‌సభకు ఎన్నికలు జరగనుండడంతో బీఆర్‌ఎస్ ఇరకాటంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నెలలు గడవకముందే ఈ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఈ రెండు పార్టీలను ఢీకొని నిలదొక్కుకోవడం బీఆర్‌ఎస్‌కు అంత సులువు కాదు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపలేని పరిస్థితి ఎదురైతే ఆ తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో మున్సిపాలటీటలు అన్నీ కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. టపటపా వికెట్లు రాలుతున్నాయి. బిఆర్‌ఎస్ పట్ల నేతల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఒక్కొక్కరే అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. లోక్‌సభ ఎన్నికల నాటికి బీఆర్‌ఎస్ తరపున గెలిచిన ఎంఎల్‌ఏలలో ఎంతమంది మిగులుతారో తెలియని పరిస్థితి ఉంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో మోడీదే హవా అంటూ..బిఆర్‌ఎస్‌ను దెబ్బతీసేందుకు బిజెపి కూడా పావులు కదుపుతోంది. తెలంగాణలో ప్రతిపక్షపాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ చూస్తోంది. దీనినుంచి బయటపడడానికి ఎన్డీఏలో చేరాలన్న ప్రతిపాదనలు బిఆర్‌ఎస్ ముందున్నాయని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా కేంద్రంలో అధికారం పంచుకోవాలన్న ఆలోచన కూడా వీరికి ఉంది. అందుకే ఈ మధ్య బిజెపి, బిఆర్‌ఎస్ పోత్తులపై విపరీతంగా వార్తలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నంత వరకు మజ్లిస్ పార్టీతో దోస్తానా ఉంది. ఇప్పుడు మజ్లిస్ పార్టీ కూడా మెల్లగా కాంగ్రెస్‌కు దగ్గరవుతోంది. ప్రస్తుత పరిస్థితులలో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీని ఎదుర్కొని నిలదొక్కుకుంటూ పార్టీని బతికించుకోవడం ముఖ్యమని అందుకు ఎన్‌డిఎలో చేరడం ద్వారా ఎంపి సీట్లు గెల్చుకోవాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. అప్పుడు మళ్లీ కేంద్రంలో అధికారం లో ఉండవచ్చన్నది కూడా వాదనగా ఉంది. ఒంటరిగా పోటీ చేయడం ద్వారా..లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తే దాని ప్రభావం పార్టీ మనుగడపై పడుతుంది. అదే జరిగితే పార్టీ నుంచి వలసలను అపలేమని మరికొందరు భయపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల గండాన్ని ఎదుర్కోవడం ఇప్పుడు బిఆర్‌ఎస్ ముందున్న అతి పెద్ద సవాల్‌గా చూడాలి. పార్టీ మనుగడ కోసం విధిలేని పరిస్థితులలో బిజెపితో పొత్తు గురించి ఆలోచిస్తున్నామని పార్టీ నేతలు కొందరు చెప్పుకొచ్చారు. ఇప్పటికైతే విశ్రాంతి తీసుకుంటున్న కేసీఆర్‌కు ఇప్పుడు పార్టీని నిలబెట్టుకోవడం కత్తి మీద సామే అవుతుంది. శాసనసభ సమావేశాల్లో పాల్గొనకుండా ఎంతకాలం ఉండగలరన్నది కూడా ముఖ్యమే. ఏది ఏమైనా బీఆర్‌ఎస్ నాయకులకు భవిష్యత్తు అగమ్య గోచరంగా కనిపిస్తున్నది. ఈ కారణంగా బీజేపీతో పొత్తు పెట్టుకుంటే... అని ఆలోచన చేస్తున్నారు. మరోవైపు సిఎం రేవంత్ సవాళ్లు విసురుతున్నారు. అవినీతి కేసులు కూడా తరుముకుని వస్తున్నాయి. కాళేశ్వరం గుదిబండగా మారనుంది. అవినీతి చిట్టాల్లో ఒక్కో అవినీతి మెల్లగా బయటకు రాగలదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా జారుకుంటే పార్టీని కాపాడుకోవడం వల్లకాదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ లేచి నిలబడలేదని, దానిని దెబ్బతీస్తే విపక్షంలో తామే ఉంటామని బిజెపి కూడా ఆలోచిస్తోంది. బీజేపీ రాష్ట్ర నాయకులు కూడా బీఆర్‌ఎస్‌తో పొత్తుకు సుముఖంగా లేరు. మోడీ చరిష్మాతో పోతే కనీసం పది ఎంపి సీట్లు గెలుస్తామన్న ధీమాలో స్థానిక బిజెపి నేతలు ఉన్నారు. కాంగ్రెస్ కూడా కమ్యూనిస్టులతో కలసి పోరాడడం ఖాయంగా ఉంది. మజ్లిస్ కలసివస్తే ఆలోచిస్తామన్న ధోరణిలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడంకోసమే జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నానని ప్రకటించిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ఢిల్లీలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించి కొంతమంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు. దీంతో తెలంగాణకు చెందిన ఆ పార్టీ నాయకులు భ్రమల్లోకి వెళ్లారు. ఇక మోడీని ఢీకొట్టేది కెసిఆర్ మాత్రమే అని ప్రచారం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. కాంగ్రెస్ సారథ్యంలో ఇండియా కూటమి ఇప్పుడు మోడీకి వ్యతిరేకంగా అవతరించింది. అందులో కూడా కెసిఆర్‌కు ఛాన్స్ లేదు. ఈ క్రమంలో బిజెపితోనే బలవంతపు సంసారం చేయాలి. అదికూడా బిజెపి ఒప్పుకుంటేనే. లేకుంటే ఒంటరి పోరు తప్పదు. ఈ పోరులో బిఆర్‌ఎస్ గెలవడం అంత సులభం కాకపోవచ్చు. అలాగే తెలంగాణ ప్రజల తిరస్కరణకు గురైన కేసీఆర్ ఇకపై జాతీయ రాజకీయాల గురించి ఆలోచించే అవకాశం లేకుండా చేసుకున్నారు. రేవంత్ కూడా మెల్లగా అడుగులు వేస్తూ కెసిఆర్ ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి చిట్టాలను విప్పుతున్నారు. విపరీతమైన అధికార దుర్వినయోగం జరిగిందని, అవన్నీ బట్టబయలు కానున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో కేంద్రం అండ ఉండాలని కెసిఆర్ భావిస్తున్నారు,. అయితే పొత్తులు ఎలా ఉంటాయన్నది మున్ముందు తేలనుంది.

# జగనన్న కాలనీలు పేదల పాలిట శాపాలు

**రాయదుర్గం, ఫిబ్రవరి 29,మరో ఉదయం,**

జగనన్న కాలనీలు నిరు పేదల పాలిట శాపాలుగా మారాయని, నాసిరకం ఇళ్లను నిర్మించి పేదల జీవితాలతో వైసీపీ నాయకులు ఆటలాడుతున్నారని రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. గురువారం ఉదయం ఆయన పట్టణంలోని 32వ వార్డు, మల్లాపురం లే అవుట్ లో గృహప్రవేశానికి ముందే కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. అక్కడే విలేకర్లతో మాట్లాడారు. మల్లాపురం లే అవుటులోని జగనన్న కాలనీలో నాసిరకంగా ఇళ్లు నిర్మించడం వల్లే గురువారం గృహ ప్రవేశం జరగాల్సిన ఇంటి పైకప్పు కూలిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హేమ జ్యోతి అనే మహిళకు పీఎంఎవై పథకం కింద పక్కా ఇల్లు మంజూరైందన్నారు. ప్రభుత్వమిచ్చే రూ. లక్షా80వేలకు తోడు ఆమె కుట్టు మిషను ద్వారా సంపాదించిన రూ. లక్షా 30వేలు కలిపి వైసీపీ 30వ వార్డు కౌన్సిలర్ భర్త గోరంట్ల సత్యనారాయణకు ఇచ్చిందన్నారు. సదరు సొమ్ముతో అతను లబ్ధిదారుకు ఇల్లు కట్టించాడన్నారు. ఆమె భర్తకు అంగ వైకల్యం ఉండటం వల్ల హేమజ్యోతి సంపాదనపైనే ఆమె కుటుంబం గడుస్తోందన్నారు. వైసిపి నాయకుడు గోరంట్ల సత్తి నాసిరకంగా ఇంటిని నిర్మించాడన్నారు. అది ప్రవేశానికి ముందే కూలడం కాంట్రాక్టరు స్వార్థానికి సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. కేంద్రప్రభుత్వం నిధులతో పేదల ఇళ్లను నాసిరకంతో నిర్మిస్తున్న వైసిపి నాయకులను ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. కొత్త ఇంటిలో చేరాలన్న సదరు మహిళ ఆశను వైసిపి నాయకుడు నీరు గార్చారని ఆయన మండిపడ్డారు.తెలుగుదేశం ప్రభుత్వంలో కేంద్రం రూ. 1.50 లక్షలు రాయితీ ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు సమకూర్చేదన్నారు. చంద్రబాబు సర్కార్ రెండు సెంట్ల స్థలంలో అన్ని రకాల సదుపాయాలతో పక్కా ఇండ్లను నిర్మించిందన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో పిచ్చి ప్రచారాలు చేస్తూ నాసిరకం ఇళ్లను నిర్మిస్తోందన్నారు. వైసిపి నాయకులు ధన దాహానికి కూలిపోతున్న జగనన్న ఇళ్లే ప్రత్యక్ష



సాక్ష్యం అన్నారు. సదరు వైసీపీ నాయకుడు పట్టణంలో దాదాపుగా వందకు పైగా ఇళ్లను నిర్మిస్తున్నాడని, వాటిపై విచారణ జరిపిస్తామని తెలిపారు. నాసిరకంగా నిర్మిస్తున్న జగనన్న ఇళ్లపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జనసేన కరేగౌడ మంజునాథ, వార్డు ఇంఛార్జి రావుత్ రాజశేకర్, బిసి సెల్ పూజారి తిప్పయ్య, భలే శంకర్,డాక్టర్ ఛన్నవీర,నాయకుల తిప్పేస్వామి,పూజారి శివ, బంగి శంకర్, కెడిమి తిప్పేస్వామి,ఎల్లప్ప, దాసరి సత్తి పాల్గొన్నారు.

# సెల్ టవర్ పై వినతి పత్రంను అందచేసిన కాలనీ వాసులు

**యాడికి,ఫిబ్రవరి 29,మరో ఉదయం :**

మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలోని అయ్యప్ప స్వామి గుడి వీధిలో ఉన్న టింబర్ డిపో వద్ద సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తుండడంపై స్థానికులు పెద్ద ఎత్తున అభ్యంతరం తెలిపారు. స్థానికుల వద్ద నుంచి ఎటువంటి అనుమతి లేకుండా నిర్మిస్తున్న ఈ సెల్ టవర్ పై ఎమ్మార్వో కి మరియు ఈవో కి అర్జీ ఇవ్వడం జరిగిందని స్థానికులు తెలియజేశారు. ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వో లేకపోవడంతో డిప్యూటీ ఎమ్మార్వో కి కాల్ చేయగా ఆర్ ఐ కి అర్జీ ఇవ్వండి విచారణ చేసి తగు నిర్ణయం తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. పంచాయతీ ఆఫీసులో ఈవో కి ఇవ్వడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటు లేకపోవడంతో ఫోన్లో విషయం తెలియజేశామని అర్జీ అందజేసిన వారి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెల్ టవర్ నిర్మాణానికి దగ్గరలో సాయి తేజ పబ్లిక్ స్కూల్ ఉందని,చిన్న పిల్లలు చదువుకునే స్కూలుకు, నివాస ప్రాంతాలకు అతి దగ్గరగా ఈ సెల్ టవర్ నిర్మాణం ఎలా చేపడుతారని దీనికి అధికారులు ఎలా అనుమతులు మంజూరు చేశారని, నిర్మాణం నిలుపుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బండారు బాలకృష్ణ, బండారు హరికృష్ణ,బద్దెల విశ్వనాథ్, బద్దెల విజయ్ కుమార్,దబ్బా ఈశ్వరయ్య,వద్ది నాగరాజు, ఈ నారాయణస్వామి,హాజివలి,షావలి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి

**రాయదుర్గం, ఫిబ్రవరి 29,మరో ఉదయం,**

వాల్మీకులను కులం పేరుతో దూషించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు బుధవారం రాత్రి రాయదుర్గం సీఐ ప్రసాద్ బాబు కు ఫిర్యాదు చేశారు.రాయదుర్గం నియోజకవర్గం లోని బొమ్మనహాల్ మండల కేంద్రము కు చెందిన పయ్యావుల ఆనంద్, గొల్ల గోవింద్ ల మధ్య ఆర్థికపరమైన వ్యవహారాల సంబంధించి గొడవలు జరిగాయని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆనంద్ చరవాణి ద్వారా గొల్ల గోవిందుతో డబ్బు విషయమై ప్రస్తావన చేస్తూ ఎక్కడున్నావ్ అని ప్రశ్నించగా డబ్బు తీసుకున్న వ్యక్తి వాల్మీకి కళ్యాణ మండపంలో ఉన్నానని తెలపడంతో వాల్మీకులను కులం పేరుతో దుర్భాషలాడారని వారు ఇచ్చిన ఫిర్యాదులు తెలిపారు. వాల్మీకులకు ఎలాంటి సంబంధం లేకపోయినా రాయడానికి కూడా వీలులేని అసభ్యకర పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజసమని ఇలాంటి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో చెప్పారు. రాయదుర్గం సీ.ఐ కు ఇచ్చిన ఫిర్యాదు నకలను వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప సూచనల మేరకు కళ్యాణదుర్గం డి.ఎస్.పి, జిల్లా ఎస్పీ లకు పంపనున్నట్లు వాల్మీకి సంక్షేమ సేవాసమితి కార్యదర్శి ఎన్.టి. సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు రవిచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమం లో వాల్మీకి సేవా సమితి సభ్యులు సిద్ధ లింగప్ప, గిడ్డ తిప్పేస్వామి, అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తయ్య పాల్గొన్నారు




# తిరుమలలో భక్తుల రద్దీ..

**తిరుపతి,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. సర్వదర్శన మార్గాన స్వామి వారిని దర్శించుకునే భక్తులకు బుధవారం ఉదయం 8 గంటల సమయానికి కనీసం 12 గంటల సమయం పడుతోంది. మంగళవారం శ్రీవారిని 63,421 మంది దర్శించుకున్నారు. వారిలో కనీసం 19,644 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. వివిధ రూపాలలో స్వామి వారి హుండీ ఆదాయం కనీసం రూ.4.84 కోట్లుగా ఉంది. స్వామి దర్శనం కోసం 11 కంపార్టుమెంట్లో భక్తులు వేచి ఉన్నారు. తిరుమలకు మరోసారి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. స్వామివారి హుండీకి ఆదివారం ఒక్కరోజే కాసుల వర్షం కురిసింది. ఒక్క ఆదివారం నాడే శ్రీవారి హుండీ ఆదాయం రూ.5కోట్ల మార్కును చేరుకుంది. శ్రీవారి హుండీకి ఆదివారం రూ.5.09 కోట్లు ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వివరించింది. కాగా టీటీడీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు తిరుమల ఎంప్లాయిస్ క్యాంటీన్‌లో అల్పాహారం, భోజనం అందించడానికి టీటీడీ చైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఇక మీదట రాయితీ ధరతో వీరికి కూడా టిఫిన్, భోజనం, టీ, కాఫీ అందిస్తారు.

# చంద్రబాబు దగ్గర ఊడిగం చూస్తూ పాతాళానికి వెళ్లింది పవన్ కళ్యాణే

## ఏపీ మంత్రి రోజా మండిపాటు

**అమరావతి,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

విశాఖలో ఆధ్యాత్మిక టూరిజం వాహనాలను పర్యాటక శాఖ మంత్రి రోజా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించేలా ఏపీటీడీసీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబుతో పాటుగా బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యల మీద రియాక్టయ్యారు. 7'%లా% క్లాక్ బ్లేడ్ తో కోసుకొని చస్తానన్న వారికి సొంతంగా ఎదిగే మహిళలంటే చులకన అని కౌంటర్లు వేశారు. తాడేపల్లిగూడెంలో జెండా సభలో జగన్ ను అంధ: పాతాళనికి తొక్కుతానంటూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ మంత్రి రోజా మండిపడ్డారు. చంద్రబాబు దగ్గర ఊడిగం చూస్తూ పాతాళానికి వెళ్లింది పవన్ కళ్యాణే అంటూ కౌంటర్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి ఎన్నాళ్లు అయ్యిందని రోజా ప్రశ్నించారు. కనీసం ఒక్క ఎన్నికల్లోనైనా గెలిచారా అంటూ ప్రశ్నించారు. బూత్ లెవల్ కమిటీలు మనకు ఉన్నాయా అంటూ జనసేన నేతలను, కార్యకర్తలపై మండిపడడం సిగ్గుచేటని అన్నారు. పార్టీ నిర్మాణాన్ని గాలికి వదిలేసి చంద్రబాబు చుట్టూ తిరుగుతూ ఇప్పుడు పార్టీ కేడర్ ను తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. పవన్ రెండు చోట్ల ఓడిపోవడం సిగ్గు చేటు కాదా..? అని ప్రశ్నించారు. మరో వైపు రుషికొండలో వరల్డ్ క్లాస్ టూరిజం భవనాలను నిర్మించామన్న మంత్రి రోజా.. అందులో సీఎం క్యాంప్ కార్యాలయం ఉంటే బాగుంటుందని త్రిసభ్య కమిటీ సూచించిందన్నారు. సీఎం జగన్ అంగీకరిస్తే అది సీఎం క్యాంపు కార్యాలయం అవుతుందన్నారు. లేకపోతే పర్యాటక భవనాలుగా ఉంటాయని చెప్పారు. ఇదే సమయంలో తెలంగాణ కాంగ్రెస్ నేత, సినీ నిర్మాత బండ్ల గణేష్ మీద రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలకు రోజా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బండ్ల గణేష్ ఎవ్వరంటూ ప్రశ్నించిన మంత్రి రోజా.. 7 గంటలకు బ్లేడుతో కోసుకొని చస్తానన్న వారు తన గురించి మాట్లాడడమా.. అంటూ మండిపడ్డారు. స్వశక్తితో ఎదుగుతున్న మహిళలను నీచంగా మాట్లాడడం ఆయన నైజం అంటూ తీవ్ర వ్యాఖ్యలుచేషశారు. అయితే బండ్ల గణేష్ ఇటీవల మంత్రి రోజాపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని రోజా యాక్సడెంటల్ సీఎం అని అభివర్ణించడంతో ఆమెపై బండ్ల గణేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోజా డైమండ్ రాణి అని.. ఏపీ ఎన్నికల్లో ఈ సారి ఆమెకు సీటు వస్తుందో రాదో తెలియదు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం కాదనీ.. జగనే యాక్సిడెంటల్ సీఎం అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని ఫైటర్ గా బండ్ల గణేష్ అభివర్ణించారు.




# 300 యూనిట్ల ఉచిత విద్యుత్

## అన్నదాతలకు ఎరువుల రాయితీ

## ఐదు రకాల ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీ

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆయా వర్గాలకు తాయిలాలు ప్రకటించింది. కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే సోలార్ పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేబినెట్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే అన్నదాతలకు కూడా శుభవార్త తెలిపింది. ఎరువుల రాయితీకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల రాయితీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఐదు రకాల ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీకి ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఎరువుల రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీ తర్వాత కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడారు. 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో ఆయా కుటుంబాలకు సహాయంగా ఉంటుందని తెలిపారు. ఈ పథకం కింద నివాస పైకప్పు సౌర సంస్థాపనలకు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. మిగులు విద్యుత్‌ను డిస్కమ్‌లకు విక్రయించడం ద్వారా గృహాలు తమ విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవచ్చని, అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని ప్రభుత్వం పేర్కొంది. 3 %ఖఔ% వ్యవస్థ ఒక గృహానికి సగటున నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ ఉత్పత్తి చేయగలదని ఆయన పేర్కొన్నారు.

# బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర మంత్రి జి.కిషన్? రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన నాంపల్లి నియోజకవర్గంలో పర్యటించారు. లకిడీకపూల్, ఆసిఫ్ నగర్, కుమ్మరివాడి, మెహదీపట్నం జిభాబాగ్ లో పవర్ బోర్ లను ప్రారంభించారు. హెూటల్ నీలోఫర్ టీ తాగిన కేంద్రమంత్రి ,.. కుండల తయారీనీ పరిశీలించిన కిషన్ రెడ్డి.. లకిడీకపూల్, ఆసిఫ్ నగర్ నీలోఫర్ హెూటల్ ముందు పవర్ బోర్ ను ప్రారంభించారు. అనంతరం స్థానిక నరసింహ స్వామి టెంపుల్ లో స్వామి వారిని దర్శించుకున్నారు. తర్వాత స్థానిక నాయకులతో కలిసి "హెూటల్ నీలోఫర్ లో టీ" తాగారు. అనంతరం కుమ్మరివాడిలో పవర్ బోర్ ను ప్రారంభించారు. అక్కడ కుండలను తయారు చేస్తున్న స్థానిక కుమ్మరులతో మాట్లాడారు. కుండల తయారుచేసె విధానాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు అప్పటికప్పుడు కుండలను తయారు చేసి కేంద్రమంత్రికి చూపించారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన మట్టి వాటర్ బాటిల్ ను కొనుగోలు చేసి ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మెహదీపట్నం జిబాగ్ బస్తీల్లో పవర్ బోర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాతబస్తీపై గత బీఆర్?ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వివక్ష చూపిస్తున్నాయని అన్నారు . రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ వాటర్ వార్

## -నేడు మేడిగడ్డకు బిఆర్ఎస్ నేతలు

## -పాలమూరుకు కాంగ్రెస్ నేతలు

## -పరస్పర విమర్శలతో రాజకీయ వేడి

**హైదరాబాద్,ఫిబ్రవరి29 (మరో ఉదయం):**

తెలంగాణలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాటర్ వార్ పీక్ స్టేజ్‌కి వెళ్లింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై బీఆర్ఎస్‌ను టార్గెట్‌గా చేసుకొని కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఇప్పుడు అదే ప్రాజెక్టును ఆయుధంగా చేసుకొని హస్తం పార్టీపై బిఆర్ఎస్ కౌంటర్ అటాక్ ప్రారంభించింది. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్.. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. శుక్రవారం ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు వెళ్లనున్నారు. అదేరోజు సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్ట్‌గా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అంతేకాకుండా.. రాజకీయంగా కూడా సవాల్ విసురుతోంది.. అయితే, కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్‌గా అధికారంలోని కాంగ్రెస్ పార్టీ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు- రంగారెడ్డి పర్యటనకు పిలుపునిచ్చింది కాంగ్రెస్. రేపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. అక్కడ పర్యటించి.. ప్రెస్ మీట్ లు కూడా పెట్టనున్నారు. మేడిగడ్డ.. పాలమూరు రంగారెడ్డి.. ఇలా ఇటు బీఆర్ఎస్.. అటు కాంగ్రెస్.. ఇరు వర్గాలు ఒకే రోజు రెండు దారుల్లో ప్రాజెక్టుల బాట పట్టాయి. ఇరు పార్టీల నేతల మధ్య మాటలు అదే స్థాయిలో మంటలు రేపుతున్నాయి.. ఈ క్రమంలో మార్చ్ 1.. మరింత హీట్ ఖాయమని అర్థమవుతోంది. రేపు.. మాటల వార్.. మరింత తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందని .. రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# గ్యాస్ సబ్సిడీ అర్హులకు చేరేది రూ.415

## లెక్కలు తీస్తున్న పౌరసరఫరాల శాఖ

**హైదరాబాద్,ఫిబ్రవరి29 (మరో ఉదయం):**

సబ్సిడీ గ్యాస్ పథకానికి అర్హుల జాబితా రూపొందించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ.. ఏడాదికి ఎవరికి ఎన్ని సిలిండర్లు ఇవ్వాలన్న దానిపై లెక్కలు సిద్ధం చేసింది. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి అర్హులైన వారి మూడేళ్ల వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు ఏటా ఇవ్వాల్సిన గరిష్ట సిలిండర్ల సంఖ్య ఎనిమిదిగా తేల్చింది. ఈ పథకానికి తొలుత 39.78 లక్షల మందిని అర్హులుగా తేల్చగా.. తర్వాత ఆ సంఖ్య 39.50 లక్షలకు తగ్గింది. ఇది మరింత తగ్గవచ్చని అధికార వర్గాల సమాచారం. అర్హులైన వారిలో దాదాపు 9.10 లక్షల మంది అత్యధికంగా ఏటా 8 గ్యాస్ సిలిండర్లు చొప్పున వినియోగిస్తారని అధికారులు లెక్కలు తేల్చారు. దీంతో ఈ పథకం కింద సబ్సిడీపై ఇవ్వబోయే సిలిండర్ల సంఖ్య ఏడాదికి ఎనిమిదిగా నిర్ధారించారు. మొత్తంగా ప్రభుత్వం భరించాల్సిన సబ్సిడీ నెలకు రూ.71.27 కోట్లు, ఏడాదికి రూ.855.2 కోట్లుగా తేలింది. రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకానికి ఈ నెల 27న జీవో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఉజ్వల కనెక్షన్ వినియోగదారులకు రూ.38.57 కోట్లు, సాధారణ గ్యాస్ కనెక్షన్ దారులకు రూ.816.65 కోట్లు అవుతుందని అంచనా వేశారు. రాష్ట్రంలో 11.58 లక్షల మంది ఉజ్వల గ్యాస్ కనెక్షన్ దారులు ఉన్నా.. సబ్సిడీ సిలిండర్ కోసం 5.89 లక్షల మంది మాత్రమే అప్లై చేసుకున్నారు. అయితే, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పై కేంద్రం ప్రతి సిలిండర్ కు రూ.340 సబ్సిడి ఇస్తుండడంతో వీటిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.155 చొప్పున రాయితీ ఇస్తే సరిపోతుంది. కాగా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మూడేళ్ల గ్యాస్ వాడకం లెక్కలు తీయగా.. కొందరు అతి తక్కువ గ్యాస్ వినియోగిస్తుంటే మరికొందరు అసలు గ్యాస్ వాడడం లేదని తేలింది. గత మూడేళ్లలో సిలిండర్ ను ఒక్కసారి కూడా తీసుకోని వినియోగదారుల సంఖ్య 1,10,706గా ఉంది. వీరిలో సాధారణ కనెక్షన్ దారులు 92,633 మంది కాగా, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఉన్న వారు 18,073 మందిగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో సాధారణ ప్రజలతో పాటు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్న వారిని కూడా మహాలక్ష్మి పథకం కిందకు తీసుకువస్తున్నారు. అయితే, పథకం లబ్దిదారులు గ్యాస్ సిలిండర్ తీసుకున్నప్పుడు పూర్తి ధర చెల్లించాల్సిందేనని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది. ఆ తర్వాత రూ.500 అదనంగా చెల్లించిన ధరను ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రీయింబర్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తోన్న రూ.40 రాయితీని కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు సమాచారం. హైదరాబాద్ లో సిలిండర్ ధర రూ.955 ఉంటే.. వినియోగదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.40 పోనూ మిగతా రూ.415ని రాష్ట్ర ప్రభుత్వం రాయితీగా బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుందని తెలుస్తోంది.

# బిఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

### బిజెపిలో చేరిన నాగర్‌కర్నూల్ ఎంపి రాములు

### కండువా కప్పి ఆహ్వానించిన బిజెపి నేతలు

### తెలంగాణలో బిఆర్ఎస్ పని అయిపోయిందన్న లక్ష్మణ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీని వీడిన నాగర్‌కర్నూలు ఎంపీ రాములు బీజేపీలో చేరారు. గురువారం ఢిల్లీ పెద్దల సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్, బీజేపీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్ చుగ్, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొన్నారు.కాగా, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాములుకు మధ్య విభేదాలు ముదిరాయి. తానే ఎంపీ అభ్యర్థిని అంటూ బాలరాజు ప్రచారం చేసుకుంటుండటంతో రాములు బీఆర్ఎస్‌ను వీడినట్లు తెలుస్తుంది. తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్ కు వరస షాక్ లు తగులుతున్నాయి. గులాబీ పార్టీ నుంచి బీజేపీ, కాంగ్రెస్ లోకి చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిపోతోంది. తాజాగా నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ రాములు, ఆయన కుమారుడు భరత్ లు బీజేపీలో చేరారు. ఇంఛార్జ్ తరుణ్ చుగ్, కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో కాషాయ జెండా కప్పుకున్నారు. పార్టీ సభ్యత్వం అందుకున్నారు. వీరితో పాటు లోక్ నాథ్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డిలు బీజేపీలోకి చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ ఇన్‌ఛార్జ్ తరుణ్ చుగ్ మాట్లాడుతూ మచ్చలేని మనిషి ఎంపీ రాములు అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీది ముగిసిపోయిన అధ్యాయం అని, అది మునిగిపోయిన పడవ అని అన్నారు. బీఆర్ఎస్ నియంతృత్వ పాలన భరించలేక ప్రజలు ఓడించారన్నారు. ఎంపీ రాములు సేవలు బీజేపీకి ఎంతో అవసరం అవుతాయని వ్యాఖ్యానించారు. పదేళ్లలో ప్రధాని మోదీ చేసిన సంక్షేమ పథకాలే.. రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలు గెలిపిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.రోజు దేశంలో ఏదో ఒక ప్రాంతం నుంచి సమాజం కోసం పనిచేసే వారు బీజేపీలో చేరుతున్నారు. ప్రధాని నేతృత్వంలో పదేళ్లలో పేదరికానికి వ్యతిరేకంగా మోదీ యుద్ధం చేస్తున్నారు. పేదలకు ఇళ్లు, గ్యాస్, నీళ్లు, మరుగుదొడ్లు నిర్మిస్తున్నారని తరుణ్ చుగ్ వివరించారు. దేశ ఖ్యాతి, వికసిత భారత్ లక్ష్యాన్ని, పేదరిక నిర్మూలన కోసం ప్రధాని చేస్తున్న పనిని చూసి చూసి బీజేపీలో చేరుతున్నట్లు ఎంపీ రాములు స్పష్టం చేశారు. ఇక రాములు చేరికను స్వాగతించిన రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్.. తెలంగాణలో బీజేపీ తిరుగులేని శక్తిగా మారుతోందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ మునిగిపోయిన నావ.. కారు రిపేర్ అయ్యే పరిస్థితి లేదు. మార్పులో భాగంగా కాంగ్రెస్ లాభపడింది. కానీ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ పరిస్థితి చూస్తున్నాం. తెలంగాణలో బీజేపీ బలపడుతోంది. చాలామంది మా పార్టీలోకి వచ్చేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. తెలంగాణలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేయాలని ప్రజలు ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు. ఎంపీ రాములు బీజేపీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ముగిసిన అధ్యాయనమన్నారు. ఇంకా చాలా మంది బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరుతారని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేసి.. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిందన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో పదికి పైగా ఎంపీ స్థానాలు గెలచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని.. ఇక, కాంగ్రెస్-బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని లక్ష్మణ్

# కార్పోరేటర్ల భర్తల భూదందా

## వివాదాలు సృష్టించి డబ్బులు దండుకునే యత్నం

## ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**కరీంనగర్,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

కరీంనగర్ పట్టణంలో భూవివాదాలు సృష్టించి, అక్రమ వసూళ్లకు పాల్పడిన కేసులో పోలీసులు మరో ముగ్గురు కార్పొరేటర్ల భర్తలను అరెస్ట్ చేశారు. ఇదే కేసులో ఇద్దరు పరారీలో ఉన్నారు. బుధవారం అరెస్టయిన వారిలో 25 డివిజన్ కిసాన్ నగర్ కార్పొరేటర్ సరిత భర్త ఎడ్ల అశోక్, రెండో డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ లావణ్య భర్త కాశెట్టి శ్రీనివాస్, 20వ డివిజన్ ఆర్టీసీ కాలనీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి భర్త తుల బాలయ్య ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం..కరీంనగర్ వివేకానందపురికి చెందిన గవర్నమెంట్ టీచర్ మామిడి రవీందర్ రెడ్డి తీగలగుట్టపల్లి శివారులోని సర్వే నెంబర్ 240/లో గోపడి సుగుణమ్మ, గోపడి రాజుకు చెందిన 2.14 ఎకరాల నుంచి 744 గజాల భూమిని 2004లో కొనుగోలు చేశాడు. ఇదే భూమి నుంచి మూల అరుణాదేవి 1.20 గుంటలు, ఎన్నం రాజిరెడ్డి 20 గుంటల భూమిని కొనుగోలు చేశారు. రవీందర్ రెడ్డి 2017లో గ్రామ పంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకుని తన హద్దుల్లో ప్రహరీ, షెడ్డును నిర్మించుకున్నాడు. అరుణాదేవి తన భూమిని 26 ఎ÷-లాట్లుగా చేసి ఇతరులకు అమ్మేసింది. ఈ ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఇతర జిల్లావాసులని గ్రహించిన రెండో డివిజన్ కార్పొరేటర్ భర్త కాశెట్టి శ్రీనివాస్.. ఎలాగైనా భూ వివాదం సృష్టించి, యజమానులను బెదిరించి వసూళ్లకు పాల్పడాలని భావించాడు. బాలయ్య, అశోక్ తో కలిసి రవీందర్ రెడ్డిని బెదిరించారు. ఒక్కో ఎ÷-లాటుకు రూ.3 లక్షల చొప్పున ఇవ్వాలని, లేదంటే సదరు భూమిని శ్మశాన వాటికగా మారుస్తామని చెప్పారు. డబ్బు ఇవ్వకపోవడంతో ఆ భూమికి వెళ్లే 40 ఫీట్ల రోడ్డులోని హనుమాన్ నగర్, కిసాన్ నగర్, చంద్రపురి కాలనీ వాసులను పురిగొల్పారు. భూమిని స్మశాన వాటికగా ఉపయోగించేలా ప్రోత్సహించారు. 2019 జనవరిలో ఎడ్ల అశోక్, మాజీ వార్డ్ మెంబర్ అల్లిబిల్లి నగేశ్ కలిసి రవీందర్ రెడ్డి నిర్మించిన గోడ, షెడ్ ను జేసీబీ ద్వారా కూల్చివేశారు. అంతేగాక ఇది ప్రభుత్వ భూమి అని బెదిరింపులకు పాల్పడ్డారు. విధిలేని పరిస్థితుల్లో మామిడి రవీందర్ రెడ్డి, గాలిపల్లి రాజమౌళి, ఏలేటి రఘుపతి రెడ్డి అనే ముగ్గురు బాధితులు తలా రూ.లక్ష చొప్పున ఎడ్ల అశోక్ కు ముట్ట చెప్పారు. మిగతావారు డబ్బు ఇవ్వకపోవడంతో 2020 నవంబర్, డిసెంబర్ లో ఖాళీ ఎ÷-లాట్లలో శవాల దహన సంస్కారాలు నిర్వహించారు. శివరాత్రి సమ్మయ్య జేసీబీతో వారి భూమికి వెళ్లేదారిలో అక్రమంగా గుంతలు తీయించారు. అది ప్రభుత్వభూమి అని బెదిరింపులకు దిగారు. బాధితులు ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే నిర్వహించగా, అది ప్రభుత్వ భూమి కాదని ప్రైవేటు భూమిని తేలింది. ఈ క్రమంలో మామిడి రవీందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి కార్పొరేటర్ల భర్తలు ఎడ్ల అశోక్, కాశెట్టి శ్రీనివాస్, తుల బాలయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. శివరాత్రి సమ్మయ్య,

## ఆరుగురు క్రాస్ ఓటింగ్ ఎమ్మెల్యేలపై చర్య

## అనర్హత వేటు వేసిన హిమాచల్ స్పీకర్

**సిమ్లా,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

హిమాచల్ ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పథానియా వారిని ఎమ్మెల్యే సభ్యత్వాల నుంచి తొలగించారు. కాంగ్రెస్ తరపున గెలిచి పార్టీ ఫిరాయింపులకు పాల్పడినం దున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. భాజపాకు అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఈ ఎమ్మెల్యేలు తిరుగుబావుటా ఎగురవేయడంతో స్పీకర్ ఈ చర్య తీసుకున్నారు. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో మొత్తం 15 రాజ్యసభ స్థానాలకు మంగళవారం రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ జరిగిన విషయం తెలిసిందే. హిమాచల్‌లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో ఆ పార్టీ అభ్యర్థికి భాజపా అభ్యర్థికి సరిసమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా భాజపా అభ్యర్థిని విజయం వరించింది. ఈ క్రమంలోనే మంత్రి విక్రమాదిత్య సింగ్ రాజీనామా చేయడం హస్తం పార్టీకి తలపోటుగా మారింది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు భాజపా ప్రతినిధివర్గం గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిసినట్లు సమాచారం. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఆందోళనకు దిగిన 15 మంది భాజపా ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై తాజాగా అనర్హత వేటు విధించారు.

## కాళేశ్వరంలో అవినీతి ఎక్కడో చూపాలి: కర్నె

**హైదరాబాద్,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో లక్షకోట్ల రూపాయల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని.. ఎక్కడ అవినీతి జరిగిందో ఆధారాలు చూపించాలని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ ప్రాజెక్ట్ ఉపయోగం ఏంటో రేపు (శుక్రవారం) చూపిస్తామన్నారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా చేస్తామని మంత్రులు అంటున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నడిబొడ్డున కట్టిన సచివాలయం, అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చి వేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి యాత్రలు చేయాల్సింది పోయి తమకు పోటీగా యాత్రలు చేస్తున్నారని కర్నె ప్రభాకర్ విమర్శలు గుప్పించారు.

## నేడు బిఆర్ఎస్ కాలేశ్వరం టూరు

## రంగారెడ్డి-పాలమూరుకు కాంగ్రెస్ నేతల పిలుపు

**హైదరాబాద్,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్‌గా కాంగ్రెస్ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు - రంగారెడ్డి పర్యటనకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. శుక్రవారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డిని విస్మరించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఛలో పాలమూరు రంగారెడ్డి పర్యటనకు హసత్తం నేతలు పిలుపునిచ్చారు. మరోవైపు రేపు ఛలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం 8 గంటలకు తెలంగాణ భవన్ నుంచి బీఆర్ఎస్ నేతలు బయలు దేరనున్నారు. మేడిగడ్డ విజిట్ చేసే బృందంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు ఉన్నారు. ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు పయనంకానున్నారు. మధ్యాహ్నం భూపాల పల్లిలో లంచ్ చేయనున్నారు. సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. రిటైర్డ్ ఇంజినీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్ట్‌గా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజ్ మాత్రమే కాదని గులాబీ పార్టీ చెబుతోంది. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు చెప్పడానికే చలో మేడిగడ్డ అని నేతలు అంటున్నారు. కుంగిన బ్యారేజ్‌కు మరమత్తులు చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తున్నారు. చలో మేడిగడ్డకు ఆటంకాలు లేకుండా బీఆర్ఎస్ జాగ్రత్త చర్యలు చేపట్టింది. ముందే మేడిగడ్డ టూర్ షెడ్యూల్, రూట్ మ్యాప్‌న డీజీపీకి నేతలు అందజేశారు.

## ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయండి

## డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ వినతి

**హైదరాబాద్,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

అంబేదర్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లకు నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఉపకారవేతనం తదుపరి విడుత నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం విదేశాల్లో చదువుకుంటున్న 7 వేల మందికిపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన తెలంగాణ విద్యార్థులకు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లు అందించామని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్న రవి పెరుపంగ అనే విద్యార్థి.. తాను కాలేజీ ఫీజు చెల్లించేందుకు రెండో విడుత స్కాలర్‌షిప్ ఇంకా విడుదల కాలేదని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎస్సీ కమ్యూనిటీకి చెందిన తనకు ఇప్పటికే అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ మంజూరయిందని వెల్లడించారు. అయితే ఇప్పటివరకు సెకండ్ ఇన్‌స్టాలమెంట్ రాలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఉపకారవేతనాలను వెంటనే విడుదల చేయాలని ఉపముఖ్యమంత్రికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

## కెసిఆర్ వల్లనే పాలమూరు ఆగం

## కాంగ్రెస్ నేత వంశీచంద్ రెడ్డి ఆరోపణ

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ వల్లనే పాలమూరు ఆగమైందని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పాలమూరుకు ఒక్క చుక్కరలేదని విమర్శించారు. ఈ మేరకు పాలమూరు ప్రజల తరుపున కేసీఆర్ కు బహిరంగ లేఖ రాశారు. పాలమూరుకు కల్వకుర్తి, నెట్టంపాడు, జూరాల, డిండి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు వస్తున్నాయని చెప్పారు . కృష్ణ బేసిన్ నీళ్ళు తమకు రావాల్సింది పెన్నా బేసిన్ ద్వారా ఆంధ్రవాళ్లు నీళు తరలించుకు పోతున్నారని లేఖలో ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియమాకాలతో రాష్ట్రాన్ని సాధిస్తే .. కేసీఆర్ కుటుంబ పాలన చేశారని విమర్శించారు. పాలమూరు ఓట్లతో రాజకీయ పునర్జన్మ పొందిన కేసీఆర్... నీళ్లు ఆంధ్రా వాళ్లకు, నియామకాలు ఆయనకుటుంబానికి, నిధులు ఆంధ్రా కాంట్రక్టర్ లకు అప్పగించి లక్షల కోట్లు కమిషన్ తీసుకున్నారని ఆరోపణలు గుప్పించారు. తప్పు చేయలేదని చెప్పే దమ్ము ధైర్యం ఉంటే కేసీఆర్ మహబూబ్ నగర్ నుంచి పోటీ చేయాలని వంశీచంద్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాటు దుర్మార్గపు పాలన కొనసాగించారని, తెలంగాణ ప్రజలను మోసం చేసి కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని వంశీచంద్?రెడ్డి లేఖలో తెలిపారు. రేవంత్ ప్రజా పాలన చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. అబద్దపు మాటలు చెబుతూ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## ఫ్రస్టేషన్‌లో ఉన్న పవన్

### పార్టీ పెట్టి పదేళ్లయినా ముష్టి సీట్లకోసం పోరాటం: రోజా

**గుంటూరు,ఫిబ్రవరి29(మరో ఉదయం):**

పార్టీ పెట్టి పదేళ్లైనా.. 24 సీట్లకే పోటీ చేసే దుస్థితిలో ఉన్నారంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మంత్రి ఆర్కే రోజా సెటైర్లు వేశారు. తాడేపల్లిగూడెం టీడీపీ-జనసేన ఉమ్మడి సభలో పవన్ చేసిన వ్యాఖ్యలకు గురువారం ఆమె కౌంటర్ ఇచ్చారు. పవన్ కల్యాణ్ ఫ్రస్టేషన్ పీక్స్‌కు చేరింది. పార్టీ పెట్టి పదేళ్లయినా 24 సీట్లకే పోటీ చేస్తున్నారు. ముష్టి 30 సీట్లు కూడా తెచ్చుకోలని స్టేజ్‌లో ఉన్నాడు. ఆ ఫ్రస్టేషన్‌లోనే ఇష్టమున్నట్లు మాట్లాడుతున్నారు. సీఎం జగన్‌ను విమర్శించే అర్హత పవన్ కల్యాణ్‌కు లేదు. చంద్రబాబు మాయలో పవన్ పూర్తిగా పడిపోయారు. పార్టీ అధ్యక్షుడైనా పవన్ ఇంతదాకా మండల, బూత్ కమిటీలు వేయలేదు. 24 సీట్లు తీసుకొని... జనసేన నేతలకు పవన్ అన్యాయం చేశారు. తన తప్పును కార్యకర్తలపై రుద్దాలని పవన్ ప్రయత్నిస్తున్నారు. గట్టిగా అరిచినంత మాత్రాన ఓట్లు పడవని పవన్ గుర్తించాలి. రిషికొండలో అద్భుతమైన భవనం నిర్మిస్తున్నాం. ముఖ్యమంత్రి రిషికొండలో ఉండాలని కమిటీ నిర్ణయించింది. క్యాంప్ ఆఫీసు కాకపోతే.. టూరిస్టు ప్లేస్ గా ఉంటుంది అని మంత్రి రోజా అన్నారు.

మరో ఉదయం


# సినిమా వార్తలు

## సిన్సియర్ పోలీసాఫీసర్ కథ.. స్పిరిట్

'యానిమల్' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ప్రభాస్ హీరోగా ఆయన 'స్పిరిట్' తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా సందీప్ వంగా దీని గురించి మాట్లాడారు.

ఓ బాలీవుడ్ సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన 'స్పిరిట్'పై స్పందించారు. 'ప్రస్తుతం నేను ప్రభాస్‌తో చేయనున్న సినిమా పనుల్లో బిజీగా ఉన్నాను. అందరూ అనుకుంటున్నట్లు ఇది హారర్ స్టోరీ కాదు. ఓ నిజాయితీ కలిగిన పోలీస్ ఆఫీసర్ కథ. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనంతరం 'యానిమల్ పార్క్'ను రూపొందిస్తా. ప్రస్తుతానికి ఈ అప్‌డేట్ మాత్రమే ఇవ్వగలను' అని చెప్పారు. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో ప్రభాస్ తొలిసారి ఖాకీ దుస్తులు ధరించి, లాఠీ ఝుళిపించనున్నారు. గతంలో నిర్మాత ఈ చిత్రం గురించి మాట్లాడుతూ ఇందులో మునుపెన్నడూ చూడని ప్రభాస్‌ని చూస్తారని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ చిత్రంపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ పోలీస్ డ్రామాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. ఎనిమిది భాషల్లో ఈ చిత్రం రానుంది. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' చిత్రంతో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో రొమాంటిక్ హారర్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నట్లు సమాచారం. దీనితో పాటు 'కల్కి 2898 ఏడీ' లో ప్రభాస్ నటిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 9న విడుదల కానుంది.






## తల్లిదండ్రులు కాబోతున్న రణ్‌వీర్-దీపిక

బాలీవుడ్‌లో బెస్ట్ కపుల్‌గా పేరున్న దీపికా-రణ్‌వీర్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు. తాము తల్లిదండ్రులు కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సెప్టెంబర్‌లో డెలివరీ డేట్ ఇచ్చినట్లు దీపిక పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. దీంతో సెలబ్రిటీలు, నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో విడుదలైన 'రామ్ లీలా' కోసం దీపిక-రణ్‌వీర్ తొలిసారి కలిసి వర్క్ చేశారు. ఈ సినిమా టైమ్‌లో దీపికతో ఆయనతో ప్రేమలో పడ్డారు. 2018, నవంబర్‌లో ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్న ఈ క్యూట్ కపుల్ తమ ప్రేమను శాశ్వతమైన అనుబంధంగా మార్చుకున్నారు. ప్రతి సందర్భంలోనూ మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా మెరిసిపోతూ.. ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమను తెలుపుతూ ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దీపిక మాట్లాడుతూ.. 'రణ్‌వీర్‌కు, నాకు పిల్లలంటే చాలా ఇష్టం. పిల్లలతో మా కుటుంబాన్ని పరిపూర్ణం చేసుకోబోయే ఆ క్షణం కోసమే మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. చిన్నప్పట్నుంచి మా అమ్మానాన్నలు నన్ను ఎంతో క్రమశిక్షణతో, వినయంగా పెంచారు. రణ్‌వీర్ కూడా ఇలాంటి వాతావరణంలోనే పెరిగాడు. అందుకే మేమూ మా పిల్లల్ని సెలబ్రిటీ స్టేటస్‌తో సంబంధం లేకుండా సాధారణంగానే పెంచాలనుకుంటున్నాం. మంచి విలువల్ని నేర్పించాలనుకుంటున్నాం' అని తెలిపారు. ఇటీవల వీళ్లిద్దరూ 'కాఫీ విత్ కరణ్ సీజన్ 8'లో పాల్గొన్నారు. వాళ్ల పెళ్లికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డిస్నీహాట్‌స్టార్ వేదికగా ప్రసారమైన ఆ ఎపిసోడ్‌లోనే తొలిసారి వీరి పెళ్లి వీడియో బయటకు వచ్చింది.

## దృశ్యం రీమేక్‌కు హాలీవుడ్ సంస్థ అంగీకారం



మలయాళ, తెలుగు, హిందీ భాషల్లో ఘనవిజయం సాధించిన చిత్రం 'దృశ్యం' ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం రీమేక్‌లలో మరో ఘనత సాధించింది. ఏకంగా హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, స్పానిష్‌లలో రీమేక్ చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో హాలీవుడ్‌లో రీమేక్ కానున్న మొదటి భారతీయ చిత్రంగా 'దృశ్యం' నిలిచింది. తొలుత మలయాళంలో రూపొందిన ఈ సినిమా అదే పేరుతో తెలుగు, హిందీలో, 'దృశ్య' పేరుతో కన్నడలో, 'పాపనాశం' పేరుతో తమిళ్‌లో తెరకెక్కి సత్తా చాటింది. దానికి సీక్వెల్‌గా రూపొందిన 'దృశ్యం 2' కూడా విజయవంతమైంది. దీంతో ఈ సిరీస్ చిత్రాల కథలు కొరియన్‌లో రీమేక్ చేశారు. అక్కడ కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు హాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్, మరో నిర్మాణ సంస్థతో కలిసి 'దృశ్యం' కథలను హాలీవుడ్ ప్రేక్షకులకు అందించనుంది. ఇండియన్ సినిమా నిర్మాణ సంస్థ పనోరమ స్టూడియోస్ నుంచి ఈ చిత్రాల అంతర్జాతీయ రీమేక్ హక్కులను ఆ సంస్థ సొంతం చేసుకుంది. దీంతో హాలీవుడ్ 'దృశ్యం'లో నటీనటులుగా ఎవరు కనిపించనున్నారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.ముందుగా.. 'దృశ్యం'ని మోహన్‌లాల్, మీనా ప్రధాన పాత్రల్లో దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. తెలుగులో వెంకటేశ్ హీరోగా శ్రీప్రియ పార్ట్ 1 తెరకెక్కించగా, పార్ట్ 2ను జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. హిందీలో అజయ్ దేవ్‌గణ్, శ్రియ ప్రధాన పాత్రల్లో నటించారు. వేర్వేరు దర్శకులు వాటిని రూపొందించారు. తమిళ్ విషయానికొస్తే.. కమల్ హాసన్, గౌతమి ప్రధాన పాత్రల్లో నటించారు. త్వరలోనే మలయాళంలో 'దృశ్యం 3' రానుంది.

Edited,printed,published and Owned by sredhar ,Kancham publication.D no.9/20a,main road.yadiki.515408, anantapuram.dist,RNI.Regn.no.Tel tel/2012/40975Email.maroudayamap@gmail.com